# లోక విద్యా ప్రపంచం

పక్షపత్రిక

లోకవిద్యాధరుల గొంతు

సంపుటి-2, సంచిక-5 15 సెప్టెంబర్ - 2015 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2


## మళ్ళీ మళ్ళీ రిజర్వేషన్ ఉద్యమాలెందుకు?

ఆగస్టు 25న గుజరాత్‌లో ఊహించని రీతిలో లక్షలాది మంది మధ్యతరగతి పటేళ్ళుగా పిలువబడే పాటిదార్ల క్రాంతి ర్యాలీ వేడెక్కుతున్న సమాజ సంఘర్షణకు గుర్తుగా అర్థం చేసుకోవచ్చు. ఇది ప్రపంచీకరణ జరిగిందని చెప్పుకుంటున్న, సాక్షాత్తు ప్రధాని స్వరాష్ట్రమైన గుజరాత్‌లో జరగడం గమనార్హం. ఈ ర్యాలీ ముఖ్యోద్దేశ్యాలు రెండు. అవి (1) పాటిదార్లను వెనుకబడిన తరగతుల్లో చేర్చడం లేదా (2) మొత్తంగా కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు రద్దుచేయడం. దళితులకు, ఆదివాసీలకు వ్యతిరేకంగా మొట్టమొదట గళమెత్తినది పాటిదార్లేకావడం గమనించదగ్గ విషయం. ఇదే మొదటిసారికాదు. 1981 మరియు 1985లలో ఇలాంటి ర్యాలీలు జరిగినప్పటికీ, ఇంత పెద్ద ఎత్తున, ఊహించని విధంగా లక్షలాది మంది, రాష్ట్రం నలుమూలల నుండి ర్యాలీకి హాజరు కావడం ఎవరూ ఊహించనిది. ప్రధానంగా కుల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉద్యమించే పాటిదార్ల ఉద్యమాన్ని, ఆరెస్సెస్ మరియు విశ్వహిందూ పరిషత్‌లలో నాయకులుగా చెప్పుకొనే కొందరు, గతంలో ముస్లిం వ్యతిరేక ఉద్యమంగా మార్చడంలో కూడా కృతకృత్యులయ్యారు. దీనికి తోడు ప్రస్తుత ఉద్యమానికి, విదేశాలలో నివసించే సంఘ సానుభూతిపరులు కూడా అయిన గుజరాతీయులు ఆర్థిక, నైతిక తోడ్పాటు నందించడం గమనార్హం.

ప్రధానంగా పాటిదార్లలో ల్యావా మరియు కడ్వాశాఖలకు చెందిన వారు మాత్రమే అభివృద్ధి చెందారు. వీరు జనాభాలో 12శాతం మాత్రమే, కానీ ఎగువ మధ్యతరగతికి చెందిన వారు ఈ ధనవంతులైన పాటిదార్లు క్రమంగా వ్యవసాయదాయాన్ని, ఆఫ్రికా, ఇంగ్లాండు, అమెరికా వంటి దేశాల్లో వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడిగా పెట్టి మరింత ధనవంతులయ్యారు. అత్యధిక శాతం పాటిదార్లు కేవలం చిన్న, చిన్న ఉద్యోగులుగా, కార్మికులుగా మిగిలిపోయారు. పైగా వీరంతా వస్త్ర, వజ్రరంగాల్లో కార్మికులుగా స్థిరపడిపోవడం, ఇటీవల ఈ రెండు రంగాలు విపరీతంగా కుంటుబడి, వారి ఉపాధి అవకాశాలు కూడా దెబ్బతినడం ఈ ఉద్యమానికి దోహదపడ్డాయని చెప్పవచ్చు.

గుజరాత్‌లో నీటిపారుదల రంగంలో జరిగిన గణనీయ మార్పులవల్ల వ్యవసాయ రంగం అభివృద్ధి చెందినప్పటికీ, దీనివలన ధనవంతులైన రైతులు మాత్రమే లబ్ధిపొందడం వంటి అంశాలు, నిస్పృహకు లోనైన చిన్నకారు రైతు కుటుంబాలలోని యువత దగ్గరలోని పట్టణాలకు వలస పోవడానికి కారణభూతమయ్యాయి. కాని అక్కడి పరిస్థితులు కూడా వీరికి అనుకూలించకపోవడం, ఈ యువత యొక్క ఆశలకు అనుగుణంగా వారి ఆదాయం ఉండకపోవడం వారిని మరింత నిస్పృహకు గురిచేసింది. దానికి తోడు ఈ ఉద్యోగాలలో చాలామటుకు భద్రత లేకపోవడం కూడా ఒక కారణం. దాంతో నిరాశ, నిస్పృహకులోనైన పాటిదార్ల వర్గానికి చెందిన యువత, ప్రభుత్వ ఉద్యోగం అంటే హోదాతోపాటు, భద్రత కూడా ఉంటుందని గ్రహించి, ఈ ఉద్యమం వైపు మళ్ళారని భావించాలి.

దేశంలో ఈ తరహా ఉద్యమాలు ఇటీవలికాలంలో మరోరెండు సామాజిక వర్గాలు కూడా చేపట్టాయి. ప్రధానంగా రాజస్థాన్‌లోని గుజ్జర్ల ఉద్యమం వ్యవసాయ, వర్తక రంగానికి చెందిన గుజ్జర్లను ఆ ప్రభుత్వం 'వెనుకబడ్డ తరగతులు'గా గుర్తించింది. ఈ సామాజిక వర్గానికి ఏవిధమైన మినహాయింపు, వివక్షలేనప్పటికీ, వీరు ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడ్డామని, వారికి తగినంత ప్రాతినిధ్యం కల్పించడం లేదని భావించి, వీరి సామాజిక వర్గాన్ని 'షెడ్యూల్ తెగ"లో చేర్చాలని డిమాండు చేస్తున్నారు. వీరిని షెడ్యూల్ తెగలో చేర్చడం వలన, వారి సామాజిక వర్గానికి ప్రభుత్వోద్యోగాలలో, కళాశాల సీట్లలో తగినంత ప్రాతినిధ్యం ఉంటుందని వారి భావన.

23 మే 2008న వీరు ఈ ఉద్యమం చేపట్టారు. పోలీసులు కాల్పులు జరపడంతో ఈ ఉద్యమం హింసాత్మకంగా మారింది. పోలీసు కాల్పుల్లో 15 మంది మరణించడంతో, ఈ ఉద్యమకారులు "సికింద్రా" పోలీసు స్టేషనుకు నిప్పంటించడంతోపాటు రైళ్ళు, బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్పించారు. సైన్యాన్ని కూడా దింపాల్సి వచ్చింది. ప్రభుత్వం వీరి డిమాండును తిరస్కరించడంతో 2010లో ఒకసారి, 2015లో మరొకసారి ఉద్యమం చేపట్టారు.

(అఖిలభారత) జాట్ మహాసభ, ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ చౌదరి దారాసింగ్ అధ్యక్షతన ఢిల్లీలో మార్చి 2007లో రిజర్వేషన్ల కొరకై ఒక సమావేశాన్ని ఏర్పరచారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రులు, పలు రాష్ట్రమంత్రులు, పలువురు పార్లమెంటు సభ్యులు కూడా హాజరవ్వడం గమనార్హము. వీరు కూడా వీరి సామాజిక వర్గానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వోద్యోగాల్లో రిజర్వేషన్లు కోరుకుంటున్నారు. ఈ జాట్లు మనదేశంలో హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో నివసిస్తున్నారు. వీరిలో హిందూ, ముస్లిం, సిక్కుమతాలకు చెందినవారు ఉన్నారు.

అఖిల భారతీయ జాట్ అరక్షణ సమితి పేరిట ఒక సంఘాన్ని ఏర్పాటు చేసిన జాట్లు ఇటీవల, వారికి రిజర్వేషన్ సౌకర్యం కల్పించనట్లయితే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**ఈ ఉద్యమాల వల్ల నేర్చుకోవాల్సిన పాఠాలు :**

సాధారణంగా ఈ ఉద్యమాల వెనుక ప్రధాన ఉద్దేశ్యం వారి వారి సామాజిక వర్గానికి ఉపాధి హామీ కల్పించడం. దీనికొరకు వారికి తోచిన ఏకైక మార్గం "ప్రభుత్వోద్యోగాల్లో, కళాశాలసీట్లలో కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు" కల్పించడమని గళమెత్తడమే.

**అసలు వెనుకబాటు తనం అంటే ఏమిటి?**

అసలు వ్యవసాయ, వర్తక రంగానికి చెందిన ఈ సామాజిక వర్గాలు వారిని వారు పట్టణంలో స్థిరపడ్డ ఉద్యోగులు, పారిశ్రామిక రంగాల వారితో పోల్చుకొని వెనుకబడ్డ వారమని ఎందుకు చెప్పుకుంటున్నారని ఆలోచించాలి.

సాధారణంగా ఈ ఉద్యమకారుల్లో చాలా శాతం 'లోకవిద్యా సమాజ వర్గాల' వారే. ఈ వ్యవసాయ, వర్తక రంగాలలో కొంతమంది పారిశ్రామిక, రాజకీయ, విదేశీ వర్తక రంగంలో స్థిరపడినప్పటికీ, ఎక్కువ శాతం వారి వారి కులవృత్తులను, వ్యవసాయాన్ని చేపట్టి జీవనం సాగించడం, వాటిద్వారా, వారు కనీస అవసరాలను కూడా తీర్చుకోలేక పోవడం వంటి అంశాలు ఈ ఉద్యమాలకు దోహదపడుతున్నాయి.

వెనుకబాటుతనం గూర్చి ఈ మధ్య 'నిరంతర చర్చ' జరుగుతూనే ఉంది. వెనుకబాటుతనాన్ని ఆర్థిక కోణంలోంచి చూడాలన్న వాదన కొందరిది. కాదు ఆర్థిక, సామాజిక కోణాలనుంచి చూడాలని మరికొందరి వాదన. ఆధునిక విద్యాభివృద్ధి, రిజర్వేషన్ల అమలు జరిగిన/జరుగుతున్న స్వతంత్ర భారతావనిలో 68 సం॥రాల తర్వాత కూడా ఎక్కువ శాతం ప్రజలు మేము వెనుకబడ్డామని, ప్రత్యేక సహాయ, సహకారాలు కావాలని అడగడం సిగ్గుచేటుగా భావించక తప్పదు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ, ధనవంతులైన ఈ వర్గాలు కూడా తమను వెనుకబడ్డ తరగతుల జాబితాలో చేర్చమని అడగడం హాస్యాస్పదం. అయితే, వెనుకబడ్డ తరగతుల నిర్ణయం. ప్రస్తుత ప్రమాణాల ప్రకారం సాధ్యం కాకపోవడమే కాదు, రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదన్న నిబంధన కూడా దీనికి దోహదపడకపోవచ్చు. అంతేకాక ఈ నిబంధనవలన వివిధ వెనుకబడిన తరగతి / షెడ్యూల్ కులాలు / షెడ్యూలు తెగల మధ్య పోరాటాలకు కూడా దారి తీసే అవకాశం ఉంది.

నిజానికి దేశంలో సాంప్రదాయ వృత్తే ప్రధాన ఆర్థిక వనరుగా కొనసాగుతున్న గ్రామాలలో నివసిస్తున్న 80 శాతం మంది ప్రజలు, పట్టణాల్లోని నివసిస్తున్న ఉద్యోగులు, పారిశ్రామిక రంగాల్లో స్థిరపడిన మిగతా 20 శాతం కంటే చాలా వెనుకబడి ఉన్నారు. అంతేకాక వీరు ఈ వృత్తిని వదలలేక, దాంట్లో ఇమడలేక, ఈ వృత్తి ద్వారా వచ్చే ఆదాయం వారి కనీస అవసరాలకు సరిపడక, అప్పులలో కూరుకుపోయి, నిరాశ నిస్పృహలకు లోనై జీవనాన్ని సాగిస్తున్నారు. కొంతమంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.

దానివల్ల వీరు వెనుకబడ్డవారు కాబట్టి, అగౌరవంగా బ్రతకాలి లేదా బలవన్మరణానికి పాల్పడాలి అనే అపోహను ఏర్పరచుకొని జీవిస్తున్నారు. సమాజంలోని ఆధిపత్యధోరణివల్ల ఈ అపోహ ఏర్పడడం గమనార్హం. ఆధునిక విద్య ద్వారా సాధించిన నైపుణ్యం మాత్రమే గొప్పది అని, వారే గొప్పవారు అనే భావన వలన సాంప్రదాయవృత్తి వారి పట్ల గౌరవం సన్నగిల్లడం జరుగుతోంది. వీరిని సమాజంలో, అవిద్యావంతులు, నైపుణ్యం లేని పనివాళ్ళుగా చూస్తూ కూలీలుగా పరిగణిస్తున్నారు. దీనికి తోడు గ్రామీణ ఉపాధి హామీ పథకం, పలుగు, పార పట్టేవారికి మాత్రమే అంటే కూలీలకు మాత్రమే పరిమితమైంది. వృత్తులను చేసుకునే వారికి స్థానం కల్పించలేదు.

నైపుణ్య అధిక్రమంలో సరియైన అవగాహన ఉంటే సమాజ సంఘర్షణలో స్పష్టత ఏర్పడుతుంది. సమాజంలో గౌరవంగా జీవించడానికి అవసరమైన, సరిపడా ఏ నైపుణ్యమైనా ఒకటే అనీ, చట్టబద్ధమైనదే అని, వెనుకబడ్డదికాదని, నాసిరకమైనదికాదని, పాతబడ్డదికాదని గ్రహించాలి. నేటి సందర్భంలో, చట్టబద్ధమైన ఏ నైపుణ్యమైనా - లోకవిద్యా సమాజానికి అనుగుణంగా ప్రావీణ్యతకు సంబంధించినదిగా మాత్రమే నిర్వచించాలి.

సామాజిక వర్గ పరంగా రిజర్వేషన్లు కోరడానికి బదులు, అన్ని పనివృత్తుల వారికీ నైపుణ్యపరంగా సమాన వేతనాలు ఇవ్వాలనే డిమాండు రావాలి. చాలా శాతం ప్రజలు ఉత్పాదక/సేవా రంగాలలో ఉండి గౌరవ ప్రదమైన జీవనం గడపడానికి యత్నిస్తున్నారు. అటువంటి కార్మికులందరికీ ఉపాధి హామీతో పాటు సమాన వేతనాలు కల్పించాలనే డిమాండు రావాలి. సామాజిక వర్గపరంగా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండు కనుమరుగవ్వాలి.

ఇటీవల పటేళ్ళ ఉద్యమ పంథా, వారు అనుసరించిన పద్ధతులను చూస్తే ఆశ్చర్యం గొల్పుతుంది. వారి కార్యాచరణలో భాగం

1) బ్యాంకులలో ఉన్న సొమ్మునంతా తీసేయాలి.
2) పాలు, కూరగాయలు పట్టణ మార్కెట్లకు సరఫరా ఆపివేయాలి అనేవి ప్రధానం.

బ్యాంకులలో ఉన్న సొమ్మునంతా తీసేయాలి అంటే పట్టణ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను, పాలక వర్గాల రాజకీయ శక్తులను సవాలు చేసినట్లే.

అలాగే పట్టణ మార్కెట్లకు నిత్యావసర వస్తువుల సరఫరా నిలిపివేయడం అంటే స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవడమే.

వీటిని బట్టి చూస్తే, వారు కొత్త కోణంలో సహాయ, నిరాకరణోద్యమం చేపట్టారని భావించాల్సి వస్తోంది.

షెడ్యూల్ తెగ / షెడ్యూల్ కులాలలోని ఇతర వర్గాల వారు కూడా లోకవిద్యా సమాజానికి మద్దతివ్వడమే కాకుండా, వ్యాపార నిబంధనలను తమకనుగుణంగా మార్చుకోవాలి. తద్వారా లోకవిద్యా సమాజంలోని వివిధ వర్గాల మధ్య బంధం పునిర్నిర్మించుకోవడం ద్వారా ఐకమత్యం సాధించాలి.

వీరి ప్రణాళిక లోకవిద్య జనాందోళన 2014 ముల్తాయి సదస్సు తీర్మానం దృక్కోణంతో సమానంగా ఉందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

1) ఒకరి పరిజ్ఞానం / నైపుణ్యం ఆధారంగా గౌరవప్రదంగా బ్రతకడమనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కుగా గుర్తించాలి. అంటే ఉద్యోగం కల్పించాలి. వృత్తి విద్యలో ఉన్నవారందరికీ ప్రభుత్వ వేతనం ఇవ్వాలి.
2) ప్రతీ ఒక్కరికీ చేసే పనితో సంబంధం లేకుండా నైపుణ్యాన్ని బట్టి కనీసం ప్రభుత్వ ఉద్యోగితో సమాన హోదా / వేతనం కల్పించాలి. ఇవే లోకవిద్యాజనాందోళన ముఖ్య ఉద్దేశ్యాలు

- కృష్ణరాజులు

# తెలంగాణా రాష్ట్రంలోని దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాంతంలో ఎటువంటి ఆత్మహత్యలు లేవు

తెలంగాణా రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు 1400 వరకూ చేరాయని అన్ని పత్రికలూ ప్రచురించాయి. అంటే ప్రతీ రోజు ఒక రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒక్క మెదక్ జిల్లాలోనే 145 ఆత్మహత్యలు ఈ సంవత్సరంలో జరిగాయి. దీన్ని చూసిన చదివిన వారెవరైనా వ్యవసాయం ఎంతగా రైతుల్ని కృంగదీస్తోందో తెలియచేస్తోంది.

కానీ ఇదే సమయంలో జహిరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న నాల్గు మండలాల్లో మాత్రం ఈ పరిస్థితులు లేవన్న విషయాన్ని ఏ పత్రికా ప్రముఖంగా ప్రచురించలేదు. ఈ ప్రాంతంలో ఈ నాల్గు మండలాల రైతులు నీళ్ళు, విద్యుత్, కృత్రిమ ఎరువులు వ్యవసాయానికి వాడకపోవటవేం ఈ రైతుల జయానికి ముఖ్యకారణం. ఈ రైతులంతా పర్యావరణ రక్షణతో అంతర్పంటలతో (ఒకేసారి అనేక పంటలు సాగు) వ్యవసాయం చేస్తున్నారు. ఈ రైతుల విజయాలు మిగతా రైతులకు కనువిప్పు కల్గించాలి. వార్ని కూడా పారంపర్య వ్యవసాయం వైపు మార్చుకల్గాలి.

నాగ్వార్ గ్రామానికి చెందిన రైతు శ్రీమతి మీ దొడ్డి వినోద తన 3 ఎకరాల భూమిలో 18 రకాల పంటల్ని పెరటిపెంట వాడి తమ పొలాల్లో వచ్చిన విత్తనాలతో మాత్రమే వ్యవసాయం చేసి సుమారు రెండు లక్షల రూపాయల ధాన్యాల్ని పండించారు. ప్రక్క పొలంలో శ్రీ తెనుగు యాదయ్య మాత్రం బీటిపత్తి మాత్రమే వేసి కంపెనీ విత్తనాలపై, ఎరువులపై పురుగు మందులపై 50,000 రూ॥లు పెట్టుబడిపెట్టి 80,000 రూ॥ల పత్తి పండించటం ఏక పంట విధానంవల్ల వచ్చే నష్టాన్ని సూచిస్తోంది. మిగతా రైతులు అందరూ తమకు కావాల్సిన అన్ని రకాలు పండించగా ఈయన మాత్రం పత్తి నమ్మి తన కుటుంబ అవసరాలకి తిండి గింజలు, పశువుల మేత, పప్పులు నూనె బయట నుంచి కొనుక్కోవల్సిన స్థితిలో ఉండిపోయారు. కాని వినోద మాత్రం జొన్న, కొర్ర, పప్పు గింజలు, నూనెగింజలు వగైరా పండించటంతో కుటుంబానికీ తమ పశువులకూ సరిపడ తిండి కొనాల్సిన అవసరం లేకపోయింది. ఈ వినోద, యాదయ్యల వ్యవసాయం నేటి తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ పద్ధతుల్ని విశదీకరిస్తాయి. మొదటి రైతు ఆత్మబలంతో, భవిష్యత్‌పై నమ్మకంతో వ్యవసాయం చేస్తూంటే రెండో రైతు వ్యవసాయం సంక్షోభాన్ని, ఇతరులపై ఆధారపడటాన్ని, చివరగా ఆర్థిక సంక్షోభాన్నీ కళ్ళకు కడుతున్నాయి.

ఈ రోజు మనం నిర్ణాయాత్మక నిర్ణయాలు చేయాల్సిన సంధి సమయంలో ఉన్నాం. ఒకటి నెమ్మదిగానైనా తప్పక మన కాళ్ళమీద నిలబడే వ్యవసాయం మరొకటి లాటరీ లాంటి వ్యవసాయం. ఏది కావాలో తేల్చుకోవాలి.

ప్రధానంగా ప్రకృతిపై ఆధారపడే అంతర పంటల విధానంలో తృణధాన్యాల పాత్రను గుర్తెరిగి, వీటిని వాడటం వల్ల వచ్చే ఆరోగ్యాన్ని, ఇటువంటి ప్రకృతారాధనా వ్యవసాయం చేసే రైతుల్నీ తెలంగాణా రాష్ట్రం సహజవనరులుగా గుర్తించి దీనిని అభివృద్ధి చేయటానికి ప్రణాళిక రచించాలి.

పారంపర్యంగా వచ్చిన అనేక పంటలను ఏక కాలంలో అంతర్ పంటలుగా వేసి, పూర్తిగా స్థానిక వనరులతో వ్యవసాయం చేసే ఈ రైతుల్ని ఆదర్శ రైతులుగా "బంగారు తెలంగాణా" మార్గదర్శకులుగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఒక్కమాటలో చెప్పాలంటే తెలంగాణ తృణధాన్యాగారంగా ప్రకటించి, నీటిఎద్దడి రోజుల్లో కూడా వ్యవసాయం ఎలా చేయొచ్చో ప్రపంచానికి చూపి ఆత్మహత్యలు లేని తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవచ్చు. ప్రాజెక్టు నీళ్ళు వాడని తృణధాన్యాలకు "నీటిని రక్షించే బోనస్" ప్రకటించవల్సిన అవసరం ఉంది.

నేటి సమాజ అవసరాలైన మనుషులకు, పశువులకు సరిపోయే పౌష్టిక తిండిని ఒకేసారి సృష్టించకల్గిన అంతర్గత పంటలుగా తృణధాన్యాల్ని మానేసి ఏక పంట విధానంతో ప్రతీరోజు తాత్కాలిక పరిష్కారాల్ని వెతకటం మానేయాలి. ఆత్మహత్యలు ఆపాలి.

ఈ విధానంలో కనీసం ఏటా 50,000 కోట్ల రూపాయల మిగులు వస్తుంది. కనుక దీన్ని రైతుల కోసం గ్రామాభివృద్ధి కోసం పారంపర్య విత్తనాల రక్షణ అభివృద్ధి కోసం పర్యావరణ రక్షణ కోసం ఆత్మహత్యలు లేని సమాజం కోసం వెచ్చించే వీలు కల్గుతుంది.

- పి.వి. సతీష్

సంచాలకులు - డిడియస్

# ఈనాడు 80శాతం కంటే ఎక్కువ మంది వెనుకబడిన వారిగా గుర్తింపు ఎందుకడుగుతున్నారు?

నేడు మనదేశంలో ఎన్నడూ లేనంతగా ప్రతీ కులంవారూ మతం వారూ మమ్మల్ని వెనుకబడిన వారిగా గుర్తించి మాక్కూడా చదువుల కోసం, ఉద్యోగాల కోసం ప్రత్యేక సదుపాయం కల్పించమని రిజర్వేషన్ల నడుగుతున్నారు. మహమ్మదీయులు మత ప్రాదికన, గుజరాత్‌లో పటేళ్ళు, రాజస్థాన్ మధ్య ప్రదేశ్‌లలో గుజ్జర్లు, హరియాణ పంజాబ్ ఢిల్లీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో జాట్‌లు, ఆంధ్రప్రదేశ్‌లో కాపులు, రెండు తెలుగు రాష్ట్రాల ఏడుకులాల ఓసీలు కూడా తమకు రిజర్వేషన్లు కావాలని అడుగుతున్నారు. దీనికి ప్రధాన కారణం చదువుకోవాలనుకొనే వారికి ఆ చదువుకి తగ్గ స్తోమత ఉండటం లేదు. మిగతా ఉత్పత్తిదారులకు వారి ఉత్పత్తులకు సేవలకు వచ్చే సంపాదన జీవించటానికి అంటే తమ కుటుంబానికి తిండి, బట్ట ఇల్లుతో పాటు పిల్లల చదువులకీ రోగుల వైద్యానికీ సరిపడ ఆదాయం అందటం లేదు. స్థూలంగా చెప్పాలంటే విద్య, వైద్యం సామాన్యుడికి అందుబాటులో లేవు. అవి ప్రైవేటు రంగంలో ఉండి సామాన్యుడిని పీల్చి పిప్పి చేస్తున్నాయి. దీంతో పాటే నిరుద్యోగం తాండవిస్తోంది దేశ వ్యాప్తంగా!

**వెనకబడ్డ వాళ్ళెవరు?**

భారత ప్రభుత్వం ఎవరైతే సామాజిక పరంగానూ, చదువు పరంగానూ ఉన్నత వర్గాలలో ఉన్న విశ్వవిద్యాలయ చదువులతోపాటు ప్రభుత్వోద్యోగులకిచ్చే గౌరవం పొందలేకపోతున్నారో వార్ని వెనుకబడిన వర్గాలుగా అభివర్ణించటం జరిగింది. అందుకేవారికి చదువులోనూ ప్రభుత్వోద్యోగాలలోనూ రిజర్వేషన్ పెట్టడం జరిగింది. దీనిలో వృత్తి దారులందర్నీ చేర్చటం జరిగింది. అంటే గ్రామీణ ప్రాంతంలో ఉన్న రైతులు, కమ్మర్లు, కుమ్మర్లు, మేదర్లు, వడ్రంగులు, కంసాలులు, నేతపనివారు, చాకళ్ళు, మంగళ్ళు, కల్లుగీత పనివారు, తోళ్ళపనివారు, జాలర్లు మొదలైనవారంతా కల్గిన జ్ఞానం, విద్య, నైపుణ్యం ఎందుకూ కొరగానివనీ విశ్వవిద్యాలయ చదువులు, ప్రభుత్వ ఉద్యోగం గొప్పవనీ తీర్మానించటం మొదలైంది.

అసలు జ్ఞానం అంటే ఏమిటో పోయిన వందసంవత్సరాల విశ్వవిద్యాలయం చదువుల ద్వారా వచ్చిన అభివృద్ధిని మన అనుభవంతో చూద్దాం!

ఈ రోజు భారతదేశం అంతా స్వచ్ఛ భారత్ గురించే మాట్లాడుతోంది. ప్రపంచమంతా భూతాపం గురించీ, రాబోయే ప్రకృతి భీభత్సాల గురించీ, ప్రపంచం అంతమైపోబోతోందనీ మాట్లాడుతోంది. వీటన్నిటికీ కారణాలు వెతికితే మన సైన్సు, సాంకేతిక విప్లవాల ద్వారా, విశ్వవిద్యాలయాలు, రసాయన పరీక్షా కేంద్రాల ద్వారా వచ్చిన నూతన ఆవిష్కరణలే కారణమని ఎవరికైనా అర్థమౌతుంది.

నూలు సంచులు, తాటాకు, ఈతాకుబుట్టలు, కాగితపు సంచులు ప్యాకింగ్‌కి వాడినంత కాలం స్వచ్ఛ భారత్ అవసరం లేకపోయింది. ఎందుకంటే ప్రకృతి సిద్ధంగా వాటివల్ల వచ్చే వ్యర్థ పదార్థాలు కొద్దివారాలలోనే భూమిలో కల్సిపోతాయి. అలాగే చిన్న చిన్న పల్లెల్లోని వ్యర్థాలు భూమిలో కలిసిపోయేవి.

అభివృద్ధి పేరుతో ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ మరియు థర్మోకోల్ ప్యాకింగులలో వచ్చిన వ్యర్థపదార్థాలు రోడ్లపై, చెరువులపై, నదులపై, పొలాలపై సముద్రాలపై చివరికి పర్వతాలు మంచు పర్వతాలపై సంవత్సరాల తరబడి ఉండిపోతున్నాయి. గాలి, నీరును కలుషితం చేస్తున్నాయి.

అలాగే మన స్థానిక విత్తనాలు, తృణధాన్యాలు పండించి తిన్నంతకాలం ప్రజలు వైద్యుల వద్దకు, పెద్దాసుపత్రులకు వెళ్ళాల్సిన అవసరం కలగలేదు.

తృణధాన్యాలస్థానే వరి, గోధుమ, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు వచ్చాయి. వీటికి విపరీతంగా నీటి అవసరంతో పాటు భూతాపానికి కారణమైన వాయువుల విడుదల పెరిగిపోయింది. వీటిలో జన్యుమార్పిడి విత్తనాలూ వాటితో కృత్రిమ ఎరువులు, పురుగుమందులూ వచ్చిన తర్వాత కాన్సర్, డయాబెటీస్‌తో పాటు చర్మ వ్యాధులు విపరీతంగా పెరిగిపోయాయి.

మన పశువుల పెంట, కుళ్ళిన ఆకులుతో కల్సిన పెరటి ఎరువు వేపచెక్క, జీవామృతం (ఆవు మూత్రంతో చేసింది) మొ॥ పంటలలో వాడి ఎరువు పురుగుమందులుగా వాడినంతకాలం భయంకర చర్మ, ఉదర, రక్త సంబంధిత రోగాలు లేవు. అధిక దిగుబడి వంగడాలతో పాటు కృత్రిమ ఎరువులు, క్రిమిసంహారక మందులతో మనం తినే తిండే మన కందరికీ వచ్చే వ్యాధులవల్ల ఈ రోజు మన సంపాదనలో 20శాతం ప్రైవేటు హాస్పిటళ్ళకు ఖర్చులకై పోతోంది. ఈనాడు వైద్యులే మనల్ని పెరటి పంటలు తినమనీ, శాస్త్రజ్ఞులు ప్లాస్టిక్‌లు, విద్యుత్ వాడకం తగ్గించమనీ చెప్తున్నారు. పెద్ద జబ్బు వస్తే పూర్తిగా భూముల్ని అమ్ముకుని కూలీలుగా అనేకమంది మారిపోవటం రోజూ చూస్తున్నాం.

ఇక చదువుల విషయాని కొద్దాం.

నాడు ఏం చదివినా కూడా తమ చదువుతో పాటు తమ పెద్దల నుంచి వచ్చిన వృత్తి విద్యా నైపుణ్యాన్ని నేర్చుకొని, నూతన ఆవిష్కరణలు స్థానిక అవసరాల మేరకు తయారుచేసే కుటీర పరిశ్రమలు నెలకొల్పేవారు. తాము తయారుచేసిన ఉత్పత్తుల్ని, వస్తువుల్నీ స్థానిక వినియోగదారుల అవసరాల మేరకు తయారు చేసేవారు. వినియోగదారుడి నుంచి వచ్చే ఆదాయం ఉత్పత్తి దారుడుకి సరిపోయేది. ఏదైనా ఆదాయం మిగిల్తే దాన్ని పెట్టుబడిగా మరింత సులువుగా ఉత్పత్తుల కోసమో లేక మరింత సౌఖ్యవంతమైన జీవనానికో ఖర్చు చేసేవారు. అందరూ ఆకలి లేని సమాజంలో ఆరోగ్యంగా జీవించేవారు. వారిది ఉన్నదానితో సంతృప్తిగా జీవించే జీవన విధానం. పల్లెలు కళకళలాడే రోజులవి.

నేటి చదువు అందర్నీ ప్రభుత్వోద్యోగాల కోసం, కంపెనీ ఉద్యోగాల కోసం, విదేశీ ఉద్యోగాలకోసం వ్యక్తిగతంగా తరతరాలకు సరిపడా సంపాదన కోసం మార్గాలు చెప్పటం నేర్పటం జరుగుతోంది. ఈ చదువుకున్న వీరందరికీ సరిపడా ఉద్యోగాలు లేక చదువుకున్నవారు రకరకాల స్కీముల పేరుతో ప్రజల్ని దోచుకునైనా డబ్బు సంపాదనలో ఉన్నారు. వీరికి నైతిక విలువలు లేవు. దీనితో స్త్రీలపై అత్యాచారాలు, దొంగ కంపెనీలు, ఉద్యోగాలు, డిగ్రీలు ఇప్పిస్తామనే మోసాలు, చైన్ స్నాచింగ్‌లు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. ఒక్క మాటలో చెప్పాలంటే నేటి చదువులు మానవ విలువల్ని నాశనం చేస్తూ ఇతరుల్ని ద్వేషించే, మోసగించే ప్రవృత్తిని మాత్రం నేర్పిస్తున్నాయి. పల్లెల నుంచి వలసలతో విపరీతంగా పెరిగిన పట్టణాలన్నీ మోసాలకు కేంద్రాలుగా మారాయి.

**అందరం అభివృద్ధి చెందిన వారు కాలేరా?**

(ఎ) భవిష్యత్తరాల కోసం జీవించటం (బి) అందరితో పాటు కల్సి జీవించటం (సి) సంతృప్తితో నైతికతతో జీవించటం అనే మూడు సూత్రాల పద్ధతితో ఇది సాధ్యమే.

ముందుగా పర్యావరణాన్ని రక్షించే, భూతాపాన్ని తగ్గించే ఉత్పత్తులు పెరగాలి. అంటే వెనుకబడిన వర్గాలని చెప్పబడే ముందు చూపు కల్గిన ఈ కులాల ఉత్పత్తులకు అయ్యే ఖర్చుపై కనీసం 50శాతం ఎక్కువ ధర దొరికే విధంగా మార్కెట్లు నిర్మాణం జరగాలి. ఈ ఉత్పత్తి రంగంలో ఉన్నవారందర్నీ సమాజ సారథులుగా గుర్తించాలి. అంటే ప్రజలంతా విధిగా స్థానిక ఉత్పత్తులను ఎక్కువగా ధరకైనా కొంటే వీరికి కిట్టుబాటుధర వస్తుంది. వారి వ్యాపార వ్యవహారాలకు సరైన గుర్తింపు వస్తుంది. ఉద్యోగాల కోసం తమ వృత్తులను వదిలి పట్టణ ప్రాంతంలో అతి దీనమైన ఉద్యోగాల కోసం వెళ్ళటం తగ్గుతుంది. గ్రామాలలో కొనుగోలు శక్తి పెరుగుతుంది.

ఈనాడు రెండో సమస్య పక్కవాణ్ణి చంపైనా సరే నేను ధనికుణ్ణి కావాలనే కోరిక విపరీతంగా ఉంది. దీనికి ప్రధాన కారణం 20% ధనికుల వద్ద 80% సంపద పోగుపడి వారు విచ్చలవిడిగా ఖర్చుచేస్తూ, విలువలు లేని జీవితనాన్ని గడపటం. దీంట్లో అన్ని రకాల ఉద్యోగులూ పెట్టుబడిదారులూ కంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు నిలకడ ఆదాయ వర్గాలన్నీ వస్తారు. వీరివద్ద పోగుపడిన సొమ్ము అందరితో పాటు జీవించటానికి ఖర్చు చేయాలి. కాకపోతే ప్రజాగ్రహానికి వీరంతా గురికాక తప్పదు. దీనికోసం నూతన ఆర్థిక విధానాన్నీ, పన్ను విధానాన్ని కనుగొనాలి. ఉదాహరణకు అందరూ తమ ఖర్చుల్ని బ్యాంకుల ద్వారా మాత్రమే చెల్లించే వ్యవస్థ, బ్యాంకు లావాదేవీలపై పన్ను వేస్తూ అన్ని రకాల పన్నులనూ ముఖ్యంగా పరోక్ష పన్నులన్నింటినీ రద్దు చేయాలి. దీనివల్ల సామాన్య మానవుల నుంచి వసూలు చేసే పన్ను రద్దయ్యి, ధనికుల వద్ద పోగుపడ్డ సొమ్ము పన్ను రూపేణా సమాజానికి ఉపయోగపడుతుంది.

చివరగా మనమంతా మనుషులమనీ, మనలో ప్రతీపనీ చేసేవారూ జ్ఞానాన్ని కల్గి ఉన్నారనీ, అన్ని రకాల జ్ఞానాలు సమానమనీ, ప్రతివారి జ్ఞానానికీ విలువ ఉంటుందనీ, దానిని గుర్తించటానికి సాటివారి ఉత్పత్తులకు సరైన ధర చెల్లించాలనీ - దీని ద్వారానే సమాజంలో నైతిక ప్రవృత్తి ఏర్పడుతుందనీ గుర్తించాలి.

**దీనికి ప్రభుత్వం ఏంచేయాలి?**

భారతీయులందరూ తమ జ్ఞానంతో తయారుచేసే వస్తువుల్నీ, ఉత్పత్తుల్ని, సేవల్నీ సరైన ధరకు సమాజం కొనేంతవరకూ ప్రతీ యువకుడికీ తన పనికి ప్రభుత్వ నిర్ణయం మేరకు నిశ్చయించిన కనీస వేతనం చెల్లించాలి. వారి సేవల్ని అందుకోవాలి. అలాగే విద్య వైద్యరంగాల్ని ఎట్టి పరిస్థితులలోనూ ప్రైవేటు వ్యక్తుల చేతులో ఉంచకూడదు. టీచర్లు, ప్రొఫెసర్లు లేకుండా కాలేజీలు నడుపుతున్నారు. డాక్టర్లు లేకుండా హాస్పిటళ్ళు, టెస్టుల పేరుతో, పనికిరాని ఆపరేషన్లు చేసి చివరగా శవాల కూడా వైద్యం చెయ్యటం రోజూ చూస్తున్నాం. ఈ ఆర్థిక విధానాలు మారనంతకాలం ఈ రిజర్వేషన్లపై చర్చలు ఆగవు, ప్రభుత్వోద్యోగాల కోసం కుమ్ములాటలాగవు.

**- నారాయణరావు**

## మార్చి 24 నుంచి 28 వరకు ప్రపంచ సోషలిస్టు ఫోరమ్ సమావేశంలో లోకవిద్యా జనాందోళన ప్రవేశపెట్టిన తీర్మానంలో ముఖ్యాంశాలు

మార్చి 24 నుంచి 28 వరకూ ట్యునీసియా రాజధాని (ఆఫ్రికాదేశం) ట్యూనిస్‌లో ప్రపంచ సోషలిస్టు ఫోరం సమావేశానికి లోకవిద్య జానందోళనకు ఆహ్వానం అందింది. ఆ సమావేశంలో వివిధ ఉద్యమ నాయకులు దోపిడీలేని సమాజం కోసం వారెట్లా ఉద్యమిస్తున్నదీ వివరించారు. ఈ సందర్భంలో లోక జనాందోళన కూడా మనదేశ ఉద్యమాలను విశ్లేషిస్తూ భారత దేశంలో ఉద్యమాలని ప్రపంచ ఉద్యమాలతో అనుసంధించే ఈ క్రింది ప్రయత్నం చేసింది.

ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా సామాజిక రాజకీయ ఉద్యమాలు జరుగుతున్నాయి. ఇవన్నీ కూడా అతి సామాన్యమైన స్థానిక ప్రజలే అనేక దశాబ్దాలుగా నిర్మించడాన్ని విస్మరించాలని చూసినా గత దశాబ్దంగా ప్రపంచం గమనించాల్సిన స్థితికి జేరుకున్నది. ఈ ఉద్యమాల్ని పాశ్చాత్య తాత్వికత ప్రభావితం చేయటం లేదు. మనదేశంలో స్థానిక ప్రజలతో, రైతులతో మహాత్మగాంధీ ఉద్యమాన్ని నిర్మించటం మన తల్లిదండ్రులు, తాత ముత్తాతలు చూశారు. ఈనాడు బొలీవియాలో "పచమామ" పేరుతో భూతల్లిని రక్షించుకునే ఉద్యమం, ఈక్వెడార్‌లో "భూన్‌వివిర్" పేరుతో నీతి వంతమైన జీవితం కోసం, మన దేశంలో భారత్-ఇండియా వైరుధ్యం గమనించిన లోకవిద్య జ్ఞానంతో రైతుఉద్యమాలు; జల్, జంగిల్, జమీన్, పేరుతో ఆదివాసీల ఉద్యమాలు అన్నీ విశ్వవిద్యాలయాల పాత్ర లేకుండా జరుగుతున్నాయి. ప్రజలకు తిండిని తయారు చేసే హక్కుతో పాటు ఉత్పత్తిదారులకు వనరులపై హక్కు ఉండాలని ఉద్యమాలు నడుపుతున్నారు. అమెరికా, కెనడా, ఐరోపా దేశాలలో, చదువు పెట్టుబడిదారుల కబంధ హస్తల నుంచి బయటబడాలనే ఉద్యమాన్నీ చూస్తున్నాం. ఇవన్నీ ప్రజలు తమ జ్ఞానం ఆధారంగా చేస్తున్నవే! ఒక మాటలో చెప్పాలంటే జ్ఞానం ప్రజలలోనించి వస్తుందనీ ప్రస్తుతం ప్రజాస్వామ్యం, అభివృద్ధి, సాంకేతికత పేర్లతో విశ్వవిద్యాలయాల నుండి దిగుమతి అవుతున్న జ్ఞానం దోపిడీకి మాత్రమే సహకరిస్తున్నదనీ ప్రగాఢంగా లోకవిద్య జనాందోళన పై ఉద్యమాలు విశ్వసిస్తున్నాయి. స్థానికుల జ్ఞానంతో జీవించే, స్థానిక వనరులతో ఉత్పత్తి చేసే సామాన్య మానవులు, వృత్తిదారులు, చిన్న పరిశ్రమల వారు, దుకాణదారులు నష్టపోయే ప్రస్తుత అభివృద్ధి నమూనా ప్రజా బాహుళ్యాన్ని నిర్వాసితులని చేస్తున్నదనీ, రోడ్లు, పెద్ద నీటిపారుదల ప్రాజెక్టులు, పెద్ద పరిశ్రమలు, ప్రాజెక్టులు, రైల్వేలు, విద్యుత్పత్తి కేంద్రాలు రక్షణ శాఖ పరిశోధనా సంస్థలు, సూపర్ మార్కెట్‌లు, పరిశ్రమలు, క్రొత్త గృహ సముదాయాలు ఈ ప్రజలని నిర్వసితులను చేస్తున్నాయనీ మనం చూస్తున్నాం. ఈనాడు గనుల త్రవ్వకం వల్ల పరిశ్రమల వల్ల, పట్టణ వ్యర్థాలను వదలటం వల్ల, అడవులను నరకటం వల్ల, భూమిని అభివృద్ధి పేరుతో సేకరించటం పేర్లతో ప్రకృతి ధ్వంసం ఒకవైపు, ప్రజలు నిర్వాసితులవటం మరొకవైపు గమనిస్తున్నాం. సృష్టించిన అపరిమిత సంపద కొద్దిమంది వద్ద ప్రోగుపడటం చూస్తున్నాం. మానవ సంబంధాలు తెగిపోవటం చూస్తున్నాం. అనైతిక విలువలు, అత్యాచారాలు పెరగటమే కాక వేతనాలలో వ్యత్యాసాలు విపరీతముగా పెరుగుతున్నాయి. నైపుణ్యత లేని వర్గంగా గ్రామీణులని, రైతులనీ వృత్తి విద్యాధారులని చిత్రీకరించటం తప్పని లోకవిద్య జనాందోళన విశ్వసిస్తోంది. ప్రతి యువకుడు జ్ఞానాన్ని కల్గి ఉంటాడని ఆ జ్ఞానంతో సేవ చేయటంకాని ఉత్పత్తి గానీ చేస్తాడని అందుచేత వారి జ్ఞానానికి కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతనాల్ని చెల్లించాలని లోకవిద్య జనాందోళన ఉద్యమాలను నిర్మిస్తోంది. అన్నిచోట్ల అందర్కీ సమాన ఉపాధి చూపించే స్థానిక వనరులపై స్థానిక నియంత్రణతో మాత్రమే అభివృద్ధి జరుగుతుందని విశ్వసిస్తోంది.

**- చిత్రాసహస్రబుద్ధే నివేదికకు స్వేచ్ఛానువాదం**

## కర్ణాటక రాష్ట్రం బదన్‌వాల్‌లో స్థిరమైన జీవన విధానానికై మార్గాలపై జాతీయ సదస్సు మరియు సత్యాగ్రహం

కర్ణాటక రాష్ట్రంలో గత సంవత్సరన్నర పైగా చేనేత వృత్తిదారులంతా రాష్ట్ర వ్యాప్తంగా పత్తి, నూలు పరిశ్రమలతో పాటు రైతులు, చేనేత వృత్తిదారుల సమస్యలపై సత్యాగ్రహాలు చేస్తూనే ఉన్నారు. డిశంబరు 2013లో వేలాది చేనేత వృత్తిదారులంతా "బనశంకరి" యాత్ర పేరుతో వందలాది కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. జనవరి 2014లో చేనేత రంగానికి కేటాయించిన లుంగీలు, చీరలు, పంచలు, దుప్పట్లు, తువ్వాళ్ళు, రుమాళ్ళు మొ॥ ఉత్పత్తుల్ని యంత్రాల ద్వారా ఉత్పత్తి చేయటాన్ని చూస్తూ ప్రభుత్వం ఏ చర్యా లేకుండా నిశ్చేష్టంగా, నిస్తేజంగా ఉండటాన్ని ప్రశ్నిస్తూ నిరవధిక నిరాహార దీక్షలు చేశారు. చేనేత ననుకరిస్తూ మిల్లుల్లో తయారు చేసే ఉత్పత్తులకు వ్యతిరేకంగా కూడా నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ ఉద్యమాల ద్వారా తమ వృత్తిలోని వారే కాక ఇతర వృత్తులవారైన రైతులు, వడ్రంగులు, మేదర్లు, కల్లు గీతవారు, కంసాలులు, వడ్డర్లు, చాకళ్ళు, మంగళ్ళు, కుమ్మర్లు, కమ్మర్లు, జాలర్లు, తోటపనివారు వగైరా వృత్తులలో ఉన్నవారు కూడా ఇలాగే పీడింపబడి బాధింపబడుతున్నారని గుర్తించటం జరిగింది. అడవుల్నీ, గనుల్నీ, నదుల్నీ పర్వతాల్నీ, ఒకటేంటి ప్రకృతి వనరులన్నీ ధ్వంసం చేసే పద్ధతుల్ని కూడా ఈ ఉద్యమం గుర్తించటం జరిగింది. కృత్రిమ ఎరువులు, పురుగుమందులు ప్యాకింగు సామాన్లు, ప్లాస్టిక్ వస్తువులు, అధిక దిగుబడి జన్యుమార్పిడి వంగడాలపై ఎటువంటి ఆంక్షలు లేక, భూసేకరణతో ప్రజలు నిర్వాసితులవటాన్నీ ఉద్యమం గమనించింది.

అందుకే మైసూరు జిల్లాలోని చామరాజనగర్ దగ్గరలోని బదన్‌వాల్ గ్రామానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్నుంచి అన్ని రకాల వృత్తిదారులతో ప్రదర్శనలు యాత్రలు 21 మార్చి నాడు ప్రారంభించి 10 ఏప్రిల్ నాడు ఒక గొప్ప బహిరంగ సభతో ప్రదర్శననివ్వటంతో ముగించారు.

ప్రకృతిని రక్షించుకుంటూ, మనమంతా మన జ్ఞానం ద్వారా ఉత్పత్తి చేసిన స్థానిక వస్తువినియోగంతో దేశీయ వంగడాలతో, అంతర్పంటలతో వ్యవసాయం చెయ్యాలనీ, చేనేత ధరించాలనీ, చేతివృత్తుల వస్తువుల వినియోగం పెంచాలనీ, తద్వారా స్థిర జీవనం సాధ్యమౌతుందనీ జాతీయ సదస్సు తీర్మానించింది. ఒకనాడు గాంధీజీ దర్శించిన ఈ గ్రామంలో ఖాదీ గ్రామ పరిశ్రమలకు కృషి చేసిన "తాగాదూర్ రామచంద్రరావు"కు నివాళు లర్పించి ఇక నుంచి బదాన్‌వాల్ ఒక పుణ్యక్షేత్రంగా మారనుందని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొన్న ఈ జాతీయ సదస్సులో వస్తువుల ప్రదర్శన అమ్మకాలు పెద్ద ఎత్తున జరిగాయి.

**- జె.కె. సురేష్**

## రిజర్వేషన్ అమలులో అవకతవకలు

మన రాజ్యాంగంలో ఎస్సీ మరియు ఎస్టీలకు కొన్ని రిజర్వేషన్లనివ్వటం దానిని 65 సంవత్సరాలు అమలుచేసినా ఇంకా కొత్తకొత్త ఉద్యమాలు రావటం చూస్తున్నాం. దీనికి ప్రధాన కారణం రిజర్వేషన్ పేరుతో కొన్ని కుటుంబాలకే అభివృద్ధి పరిమితి కావటమే!

ఉదాహరణకు కొన్ని నియోజక వర్గాలను ఈ వర్గాలకివ్వటం, ఆ నియోజక వర్గాల్లో ఒకే కుటుంబం నుంచి పదేపదే ఎన్నికవ్వటం, వారు ఈ సామాజిక వర్గాలకై ఏమీ చేయకపోయినా నా నియోజకవర్గం, నా రాజ్యం అనేభావనరావటం గమనిస్తున్నాం. ఉదాహరణకు బీహార్‌లో సాసారాం, యూపీలో రాయబరేలీ, అమెథీ, మహారాష్ట్రలో బరామతి, ఒరిస్సాలో కేంద్రపర, ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, కడప, నెల్లూరు, తెలంగాణాలో పెద్దపల్లిలలో ఒకే కుటుంబం నుంచి వచ్చిన వారు ఎన్నికవ్వటం చూస్తున్నాం. దీనివల్ల కర్నూలు ఎంపీగా ఎస్సీ, ఎస్టీలు ఎన్నిక కాలేరు. పెద్దపల్లిలోని ఇతర కులాల వారు ఎంపీగా ఎన్నిక కాలేరు. అందుచేత రిజర్వేషన్ నియోజక వర్గాలను మారుస్తూ ప్రతీ నియోజక వర్గంనుంచీ ముఖ్యంగా రాయ్‌బరేలీ, అమేథీ, బరామతి, కడప, కరీంనగర్ లాంటి నియోజక వర్గాలను ఈ వర్గాలకు ఇచ్చి ఇప్పుడున్న రిజర్వు నియోజక వర్గాలను జనరల్‌గా ప్రకటిస్తే ఈ రాచరిక ఎన్నికల ప్రజాస్వామ్యం ముసుగు తొలగించవచ్చు.

అలాగే కేంద్ర ప్రభుత్వంలో అత్యున్నత, చిట్టచివరి తరగతులలో రిజర్వేషన్‌లు అమలవుతున్నా సి, బి గ్రూప్‌లలో పూర్తిగా అమలు జరగలేదన్నది ప్రభుత్వ అంకెలే తెల్పుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో ప్రమోషన్లలో రిజర్వేషన్లు 1995 జూన్ 17 నుంచి అమలు చెయ్యాలని అధికరణం 16(4-ఎ) (4-బి) లలో మన రాజ్యాంగం నిర్దేశించినా 2003 నుంచి మాత్రమే జి.ఓ.ఎం.ఎస్/5, తేది. 14.2.2003 ద్వారా అమలు చెయ్యటంపై ప్రజాహిత వ్యాజం హైకోర్టులో ప్రస్తుతం నడవటం రిజర్వేషన్ల అమలులోని అవకతవకలకు అద్దం పడుతున్నాయి.

**- డా॥ సురేంద్ర**

## రాజధాని ప్రాంతంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం చట్టంలో సమూలమైన మార్పులు అవసరం 200 చదరపు కిలోమీటర్లలో వ్యవసాయం, పర్యావరణ మరియు లక్ష మంది జీవనోపాధికి నష్టం కలిగించే ఈ ప్రాజెక్టు గురించి ప్రభుత్వం పునరాలోచించాలి

ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం అతివేగంగా అడుగులు వేస్తున్న సందర్భంలో అనేక అనధికారిక ప్రకటనలు, కొన్ని అధికారిక ప్రకటనలు ఇప్పటి వరకు వచ్చాయి. అయితే ఇప్పుడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన "క్రీడా" బిల్లు (కేపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ-సి.ఆర్.డి.ఎ) ద్వారా ప్రభుత్వం యొక్క వైఖరి స్పష్టం అయింది బిల్లుని పరిశీలించిన తర్వాత ఇది రాజధాని అభివృద్ధిని కేవలం ఒక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా చూస్తూ ఆ ప్రాంతంలోని లక్ష మంది జీవనోపాధిపై (ముఖ్యంగా 75శాతం ఉన్న వ్యవసాయ కూలీలు, ఇతర వృత్తులు వారిపై), మరియు వ్యవసాయం, పర్యావరణం పై ప్రభావాన్నీ ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవట్లేదని అర్థం అవుతోంది.

ప్రభుత్వం భూయజమానులకు, భూమిలేని వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు పది సంవత్సరాల వరకు సామాజిక భద్రత పెన్షన్, 365 రోజుల ఉపాధి వంటి హామీలకు సంబంధించి ఈ చట్టంలో ఎటువంటి వెసులుబాటు కల్పించలేదు. అలాగే ఇప్పటి వరకు ఉన్న చట్టాలు, జీవోలు, అభివృద్ధి ప్రాజెక్టుల అమలులో పాటించవలసిన సూత్రాలను ఈ బిల్లు ఉల్లంఘిస్తున్నది. ఈ బిల్లులో సమూలమైన మార్పులు తీసుకు రావాలని రైతు స్వరాజ్య వేదిక డిమాండ్ చేస్తున్నది. 200 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యవసాయానికి, పర్యావరణానికీ, లక్షమంది జీవనోపాధికీ నష్టం చేసే ఇటువంటి మెగా ప్రాజెక్టు, సింగపూరు వంటి రాజధాని మన రాష్ట్రానికి తగదని, ఈ విషయంపై సమగ్రమైన చర్చలతో పునరాలోచన చెయ్యాలి.

పునరాలోచన అవసరం

ఇది కేవలం భూమికి సంబంధించిన సమస్య కాదు, అభివృద్ధి నమూనానికి సంబంధించిన సమస్య. ఇంత పెద్ద రాజధాని యొక్క నీటి అవసరాలకు గోదావరి నుండి లిఫ్ట్ స్కీం అవసరమని హుటాహుటిన దానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన తలపెట్టారు. గోదావరి జిల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. అత్యంత సారవంతమైన కృష్ణా, గుంటూరు భూములను వ్యవసాయం నుంచి మళ్ళించడమే కాకుండా పక్క జిల్లాల నీటిని కూడా వ్యవసాయం నుండి మళ్ళింప చేస్తోంది ప్రభుత్వం.

ఒక మెగా రాజధాని అయస్కాంతంలా ప్రజలను, దేశీయ అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తుంది. అదే రాష్ట్ర అభివృద్ధికి అతి కీలకం అన్న ఒక బలమైన ఆలోచన, ఒక విజన్ దీని వెనక ఉంది. సమస్య ఏంటంటే పైన చూసినట్లుగా అదే అయస్కాంతం నీరు, చమురు వంటి వనరులను, ప్రభుత్వ నిధులను, బడ్జెట్ కేటాయింపులను కూడా ఆకర్షిస్తుంది. దానితో ఇతర ప్రాంతాలు, ఇతర రంగాలు దెబ్బతింటాయి. ప్రకృతి కూడా తప్పక దెబ్బ తింటుంది. ఇటీవల విజయవాడలో రైతు సంఘాలతో జరిపిన సమావేశంలో "కృష్ణా నదిని మూసీ నది చెయ్యవద్దు" అన్న మాట గట్టిగా వినిపించింది. మళ్ళీ హైదరాబాద్ విషయంలో చేసిన పాత తప్పులు మళ్లీ చెయ్యకుండా వికేంద్రీకృతమైన అభివృద్ధి, నగరాలు, గ్రామాల మధ్య సమతుల్యత ఉన్న అభివృద్ధి ప్రణాళిక చేసుకోవడం అవసరం.

ఈ విషయాలన్నిటి దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాజధాని విషయంలో ఏకపక్ష ధోరణిలో ముందుకు సాగక, పునరాలోచన చేయవలసిందని రైతు స్వరాజ్య వేదిక, భూమి కోసం ఐక్య వేదిక మరియు అనేక ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**- కిరణ్ కుమార్ విస్సా, రైతు స్వరాజ్య వేదిక**

## వారణాశి విద్యాశ్రమంలో రైతుల మరియు వివిధ వృత్తి విద్యాధరుల రెండ్రోజుల సమ్మేళనం

15 మరియు 16 నవంబరు 2015లో విద్యాశ్రమం - వారణాసిలో వివిధ వృత్తుల ప్రతినిధుల జాతీయ సమ్మేళనం జరుగుతుంది. అందరికీ జ్ఞానం ఉంటుందనీ, ఒకరి జ్ఞానం ఎక్కువ, తక్కువ అనే తేడా లేకుండా ప్రతీవారు వారి వృత్తిని వారి జ్ఞానంతో నిర్వర్తించి సమాజిక అవసరాలను తీరుస్తున్నారని గుర్తించాలనీ; అన్ని రకాల వృత్తుల వారికీ ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం ఇవ్వాలనీ, ప్రతీ వృత్తి విద్యాధరుడుకీ ఉద్యోగ ఉపాధి కల్పించాలనీ, విద్య వైద్య రంగాలను ప్రైవేటు వ్యక్తుల కబంధ హస్తాల నుండి విముక్తి చేయాలనీ అందరికి విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి అందించాలనీ ప్రభుత్వం పై ఒత్తిడి తేవటానికి సదస్సులో తీర్మానాలు చేయటం జరుగుతుంది. మిగత వివరాలకు సంప్రదించవల్సిన చిరునామాలు.

**- విద్యాశ్రమం**

సునీల్ సహస్రబుద్దే – 919839175124 – vidyaashram@gmail.com
బి. కృష్ణరాజులు – 919066139091 – kkbandi@gamil.com
టి. నారాయణరావు – 919849389550 – tnrkoundinyasa@yahoo.com
విద్యాశ్రమం చిరునామా :
S.No. 10/82 A, Buddhakuti, Ashok Marg,
SARNATH, VARANASI - 221007 U.P.

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. - 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. Telangana-500 060.

Date of posting 17 & 20 every month
**RNI Regd. No. APBIL/2012/50668**

Date of publication 15-9-2015
**Postal Regn. No. HSE/677/2013-2015**



## تحفظ کی سیاست اور گجرات میں پٹیل سماج کی جدوجہد

ہال ہی میں گجرات میں پٹیل سماج نے علم اور نوکریاں حاصل کرنے کے لئے خود کے لئے ٹھیک ویسے ہی تحفظ کی مانگ اس ملک کے سامنے رکھی ہے جیسی اور کیی پچھڑے جاتیوں کو برآمد کرائی گیی ہے . پٹیل سماج جو بڑی بڑی تیزارتو ، کاشت کا ، وگیرہ سے جڑا ہے اور جسکا گجرات کی سیاست میں بہت اہم کردار مانا جاتا ہے ، آخر وہ بھی تحفظ کی مانگ کیوں کر رہا ہے ؟ اسکی وجہ یہ ہے کی انمے بھی ۸۰ سے ۸۵ فیصد لوگ ایسے ہیں جنکے اقتصادی اور سماجی حالت بہت ہی بدبخت ہے . یہ چاہتے ہیں کہ ان سب کے لئے بھی تحفظ کا بندوبست ہو ؛ انکا یہ بھی کہنا ہے کی انکے سماج پے تحفظ کا نظام لاگو نہ ہونے کارن انکی اولادوں کو امتحانوں میں ۸۰ سے ۸۵ فیصد نمبر لینے پر بھی علم کے اداروں میں داخلہ نصیب نہی ہوتا جس وجہ سے وہ زندگی میں ناکام ہو جاتے ہیں . انکی مانگ کو نہ نکارتے ہوئے ہمے یہ سمجھنا ہوگا کہ کیا تحفظ کا نظام سب کو علم اور روجگار دلا سکتا ہے ؟ اس سوال کے سہی جواب کے لئے ہمے تحفظ کی سیاست کو سمجھنا ہوگا ؛ یہ نظام کیونکر لاگو کیا گیا ؛ اسکا گلت استمال کتنا ہو رہا ہے ؛ کیا سرکار اتنی نوکریاں دے سکتی ہے کہ سب کو روزگار مل سکے ؛ جنکو اس تحفظ کی وجہ سے علم حاصل ہوا کیا ان سب کو روزگار ملا ؛ اگر ملا بھی تو کیا عزت کی زندگی جی رہے ہیں ؛ ایسے کیی سوالوں کا جواب ڈونڈنا ہوگا .

تحفظ کی مانگ اور اسکا نظام تو آزادی سے پہلے کے ہیں . اسکی وجہ تھی انگریزوں کا تھوپا گیا نظام . تاریق گواہ ہے کہ انگریزوں نے اس وقت کے ہر ہندوستانی ڈانچے کو ، اقتصادی ، علم ، صنعت اداروں ، سیاسی نظام ؛ یعنی کہ ہر ان اداروں کو تہس نہس کر دیا جو ہندوستانی سماج کے کھمبے تھے کیوکہ انھ ودیشی نظام کو ہمارے سماج پے لاگو کرنا تھا اور ایسا ہونے پر ہی ہمارے سماج کا استحصال کیا جا سکتا تھا . ایسا کرنے میں وہ کامیاب بھی ہوئے . نیا نظام لاگو کرنے اور اسے چلانے کے لئے اس دیش کے باشندوں کی ضرورت تھی . اسلئے نیے علم کے ادارے کھولے گیے جہاں انگریزی جبان میں علم ادا کیا گیا . یہ تی تھا کہ اگر کوئی اس نظام کا جانا مانا حصّہ بننا چاہتا تھا تو اسے ان نیے علم کے اداروں میں علم حاصل کرنی ہوگی . ٹوٹتا اور بکھرتا ہوا دیسی نظام ایک طرف اور اچھے جیون کی امید دوسری طرف دیکھتے ہوئے جسے بھی بن پایا اسنے اس نیے نظام کا حصّہ بننے کی کوشش اور اس وجہ سے پہلے تحفظ اندولن کا جنم ہوا اور اسکو کامیابی بھی ملی کیونکی نیا نظام چلانے کے لئے بڑے شمار میں لوگوں کی ضرورت تو تھی ہی . جنسے انگریزوں نے انکی روٹی روزی کمانے کے طریقے چھین لئے تھے اور جنکے علم کو نکارا گیا تھا جس وجہ سے سماج میں چاروں اور بدحالی کا ماحول تھا ؛ انھ پچڑے ورگ کا نام دیا گیا .

آزادی کے بعد بھی انگریزو کے وجود میں لاے گیے نظام کو ہی اور مجبوت بنایا گیا . سماج میں پھر سے خوشحالی لانے کے لئے اسی نظام کو سہی مانا گیا . اب اس نظام کے پھیلاؤ کے لئے یہ ضروری تھا کہ جیادہ سے جیادہ لوگ اسمے شامل ہو سکے . ایسا ہونے کے لئے ایک کانونی ذریے کی ضرورت تھی ، یہ سیاستدانو کی مجبوری تھی اور دوسری طرف ایک ایسا سماج تھا جسکا سب کچھ چھن گیا تھا اور جو اس تھوپے گیے نیے نظام میں

خود کو ناکابل محسوس کرنے پر مزبور تھا . یہ سماج کنکا تھا ؟ یہ کسانو ، بنکروں ، ادیواسیوں ، کاریگروں ، وگیرہ کا تھا . یہ لوگ انگریزوں کے کئے گیے استحصال کے باوزود بھی اپنے ہنر اور علم کو کچھ حد تک بچا پے تھے لیکن آنے والے مشینو کے دور میں انکی کوئی جگہ نہی تھی . ان سب کو انکی ہنر اور علم کی دنیا سے الگ اور تبدیل کرنے کے لئے حکمرانو نے تحفظ کے نظام کو لاگو کیا . ان پیشوار لوگوں کو الگ الگ جاتیوں سے جوڑ کر انکی جنسنکھیا کے بلبوتے پر فیصد کے حساب سے تحفظ دلانے کے ایک نظام کو وزود میں لیا گیا . کیونکہ یہ لوگ انگریزی سکولوں میں پڑے لکھے نہی تھے اسلئے انھ انپڈ کرار دیا گیا ، انھ گوار بھی کہا گیا ؛ اتنا ہی نہی بلکہ انھ وحشی اور بے سلیقہ بھی کھا گیا . جو لوگ انگریزی سکولوں میں علم حاصل کر چکے تھے اور نیے نظام کا اہم حصہ بن گیے تھے وہ انھ خود سے نیچا سمجتے تھے اور اس یہ بیسہارہ جن سمدائے کے پاس جلت اٹھانے کے سواے اور کوئی راستہ نہ تھا ؛ اگر تھا تو تحفظ کا فایدہ اٹھاتے ہوئے نیے نظام کا حصہ بننے کا — خود کے گیاں ، علم ، دستور ، سوچ ، نظریہ ، وگیرہ سب کو بھلا کر . تحفظ کا نظام در — اصل ایسے منتھن کی شروات تھی جو ہندوستانی سماج کا ڈانچا ہی بدلنے کی طاقت رکھتا تھا اور ایسا ہوا بھی ہے . ہندوستان کی باری برکم جنسنکھیا میں سے آج تک کتنے فیصد لوگوں کا اس بندوبست سے فایدہ ہوا ہے یہ تو آنکڈوں کا کھیل ہے ، لیکن اسکا سیدھا اثر جو سبکو دیکھتا ہے وہ یہ ہے کہ جاتی اور مذہب کی سیاست مجبوت هویی ہے . آج ہندوستانی سماج کا جیکر صرف جاتی اور مذہب کے نام پے ہوتا . عوام کو کتنا فایدہ ہوا یہ تو خدا ہی جانے لیکن سیاستدانو کو بہت ہوا ہے ؛ لگاتار سماج میں درار پیدا کرنے کی کوشیشیں زاری ہیں . ایک اور اصلیت جو سامنے آیی ہے وہ یہ کہ تحفظ کا نظام ہندوستان کی پوری آبادی کو نیے ڈانچے میں ڈالنے کے لئے کابل نہی ہے کیونکہ مشینوں کے دور میں انسانی ہاتھوں کی اتنی ہی کم ضرورت پڑتی ہے جتنی مشینے جیادہ ہو جاتی ہیں ؛ تو پھر نوکریاں کہاں سے پیدا ہونگی ؟ مرکزی یا ستھانیہ سرکار نوکریوں کی ازاد کرے تو کیسے کرے ؟ جن مشینوں کے بارے میں انگریزی سکولوں میں پڑایا جاتا ہے وہی مشینیں بیروزگاری کا سبب ہیں . یہ اصلیت سب سیاستدان جانتے ہیں اور یہ بھی جانتے ہیں کہ تحفظ کا نظام بیروزگاری کے مسلے کو حل نہی کر سکتا لیکن اس بندوبست کو کوئی سیاستدان بدلنا نہی چاہتا اور نہیں کسی میں ایسی ہممت ہے کیونکہ اسکا اثر سیدھا سیدھا تو اپنے ووٹ بینک پے ہوگا ؛ خود کی کورسی بچانے کے لئے عوام کا مستقبل داو پے لگانے کی یہ رجنیتی ہے . اس یحفظ کے بندوبست کا کس طرح سے گلت استمال کیا جا رہا ہے اسکا سبوت اسمے ہے کہ جن پریواروں نے انکے وقت میں اسکا فایدہ اٹھایا اور آج کے دن کسی بھی نظریے سے وہ کمزور یا پچڑے ورگ کے دعویدار نہی کہلاتے ایسے پریوار آج بھی خود کو اس نظام سے بیدخل نہی کرنا چاہتے کیونکہ یہ ایک آسان سا راستہ بن گیا ہے زندگی میں ان بلندیوں کو چھونے کے لئے جسکی کابلیت آپ میں نہی ہیں ؛ اسلئے کھلے میدان کا راستہ چھوڈ تحفظ کے راستے — دوسروں کا حق چھینتے ہوا — خود کی زندگی سفل کرنا چاہتے ہیں . انمے سیاستدان ، بابولوگ ،اور پیشیوار جیسے کہ : ڈاکٹر ، انجنیئر ، وکالت کرنے والے ، منصف نیایک ، وگیرہ شامل ہیں . دوسری ناگوارہ اصلیت یہ ہے کہ یہ تحفظ صرف علم حاصل کرنے کے لئے نہیں بلکہ نوکری حاصل کرنے کے لئے اور پھر اسمے ترکی حسی کرنے کے لئے بھی ہے. اگر عوام کو یہ رجنیتی سمجھ میں آتی ہے تو اسکو بدلنے کا راستہ بھی نکالا جا سکتا ہے.

**విద్య అంటే సమాజంలో అసమానతలను తొలగించేది.**

**జ్ఞానం సమాజంలోనుంచే ఉద్భవిస్తుంది.**

### తక్షణ సహాయం కొరకు ప్రకటన :

**లోకవిద్య ప్రపంచం 2012, జనవరి నుండి క్రమం తప్పకుండా ప్రతినెల ప్రచురిస్తున్నాం. పత్రిక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. కావున చందాదారులు, అభిమానులు పత్రికకు తక్షణం ఆర్థిక సహాయం అందచేసి, సహకరించాలని విజ్ఞప్తి.**

**A/c No. SBH. 62222079499,** గడ్డిఅన్నారం బ్రాంచి, హైదరాబాద్. **-ఎడిటర్ లోకవిద్య ప్రపంచం**
**(Branch Code : 21364)**

మీకు తెలుసా?

వేల సంవత్సరాలకు పైగానే ఉప్పు, బొగ్గు మిశ్రమంతో పళ్ళు శుభ్రపడతాయనీ, మెరుస్తాయనీ గట్టిగా ఉంటాయనీ మన తాతముత్తాతల నాటి నుంచి తెలుసు.

కానీ ఈ విషయాన్ని అమెరికా కంపెనీ కాల్గేట్ రెండేళ్ళ క్రితం మాత్రమే వాళ్ళే కనిపెట్టామని ప్రచారం టీవీల్లో నేడు చేస్తున్నారు తెలుసా?

**- తటవర్తి నారాయణరావు**

మా సంస్థ గురించి మరియు పాత పత్రికల గురించి చూడవల్సిన
వెబ్ పేజీ : Loka Vidya blogspot vidyaashram
**http : // www.vidyaashram.org/lokavidya_prapancham.html.**
**http : // vidyaashram.org/papers/LJA-Announcement_Telugu.pdf**

**BOOK - POST PRINTED MATTER**
**15 SEPTEMBER - 2015**

**To**

______________________________

______________________________

______________________________

______________________________

వ్యాసాలు, ఉద్యమ వార్తలు కాపీల కోసం పంపించవలసిన చిరునామా :
**Loka Vidya Prapancham**
**D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters,**
**Saroornagar (M), R.R. Dist. Telangana- 500 060 Ph : 040-24152155**
**e-mail : tnrkoundinyasa@yahoo.com**

**Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. - 60**
**Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. Telangana-500 060.**